www.samasamajam.in

# సమ సమాజం

ప్రశ్నించే అక్షరం... ప్రజలకోసం... తెలుగు దిన పత్రిక

తెలంగాణ | శని వారం, 19 నవంబర్ 2022 | ఎడిటర్ : గోనుకొండ వృద్ధిరాజు | సంపుటి - 07, సంచిక-190 | పేజీలు - 4 వెల రూ. 5/-

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

# ఇస్రో మరో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం

## నింగిలోకి దూసుకెళ్లిన తొలి ప్రైవేట్ రాకెట్

ప్రయోగం విజయవంతంతో సర్వత్రా హర్షాతిరేకం

ప్రయోగాన్ని వీక్షించిన కేంద్రమంత్రి జితేంద్ర

**నెల్లూరు, నవంబర్ 18 (సమ సమాజం):** ఇస్రో మరో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి మొట్టమొదటిసారిగా తొలి ప్రైవేట్ రాకెట్‌ను నింగిలోకి ప్రయోగించింది. విక్రమ్-ఎస్ రాకెట్ నింగిలోకి దూసుకుపోయింది. ఈ ప్రయోగం విజయవంతమైంది. నిప్పులు చిమ్ము కుంటూ నింగిలోకి దూసుకెళ్లింది. విక్రమ్- ఎస్ రాకెట్ 6 మీటర్లు పొడవు, 543 కిలోల బరువు కలిగి ఉంది.హైదరాబాదుకు చెందిన స్కైరూట్ సంస్థ రూపొందించిన విక్రమ్-ఎస్ రాకెట్‌ను ఇస్రో ప్రయోగిం చింది. షార్ కేంద్రంలోని సౌండింగ్ రాకెట్ కాంప్లెక్స్ నుంచి శుక్రవారం ఉదయం 11.30 గంటల నుంచి 12 గంటల మధ్య ప్రయోగం జరిగింది. ఈ రాకెట్ మూడు కస్టమర్ పేలోడ్లుతో అంతరిక్షంలోకి సాగింది. ప్రయోగ సమయం కేవలం 4నిమిషాల 50 సెకండ్లు. భూ ఉపరితలం నుంచి 103 కిలోమీటర్ల ఎత్తులోని నిర్దేశిత కక్ష్యలోకి ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టారు. అక్కడి నుంచి ఉపగ్రహం భూమి మీద బంగాళఖాతం సముద్రం వరకు తీసుకువచ్చేలా రూపకల్పన చేశారు. భూమిపైకి తిరిగి వచ్చే సమయంలో గాలిలో తేమ, వాతావరణ పరిస్థితులు, తిరుగు ప్రయాణంలో వేగం వంటివి అంచనా వేయనున్నారు. హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ ఏరో స్పేస్ సంస్థ విక్రమ్-ఎస్ రాకెట్‌ను అభివృద్ధి చేసింది. స్కైరూట్ ఏరో స్పేస్ సంస్థను మాజీ శాస్త్రవేత్తలు ప్రారంభించారు. డా.విక్రమ్ సారాభాయ్‌కి నివాళిగా స్కైరూట్ ఆయన పేరు పెట్టింది. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ సోమ్‌నాథ్ మాట్లాడుతూ తొలి మిషన్‌కు 'ప్రారంభ్' అని నామకరణం చేసినట్లు తెలిపారు. విక్రమ్-ఎస్ రాకెట్ ప్రయోగం 2లో



# రాహుల్‌కు బెదిరింపులు

జోడో యాత్రలో స్వీట్ షాప్ వద్ద లేఖ



**ముంబై, నవంబర్ 18 (సమ సమాజం):** భారత్ జోడో యాత్రలో భాగంగా ఇండోర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ప్రాణహానికి సంబంధించి బెదిరింపులు వచ్చాయి. బాంబులతో చంపేస్తామంటూ బెదిరింపులు వచ్చాయి. జోడో యాత్ర సాగే మార్గంలోని ఓ స్వీట్ షాప్‌లో బెదిరింపు లేఖ వదిలి వెళ్లారు దుండగులు. ఈ లేఖ తీవ్ర కలకలం రేపుతోంది. రాహుల్ గాంధీ భద్రతా సిబ్బంది వెంటనే అలర్ట్ అయ్యారు. స్వీట్ షాపులో లేఖను వదిలి వెళ్లిన వ్యక్తి కోసం ఇండోర్ పోలీసులు, క్రైమ్ బ్రాంచ్ సిబ్బంది వెతుకుతున్నారు. జూని ఇండోర్ పోలీస్ స్టేషన్ పరిసరాల్లో అమర్చిన సీసీటీవీ ఫుటేజీని నిశితంగా పరిశీలిస్తున్నారు పోలీసులు. కాగా, నవంబర్ 24న రాహుల్ గాంధీ ఇండోర్‌లోని ఖల్సా స్టేడియంలో రాత్రి విశ్రాంతి తీసుకోనున్నారు. ఈ నేపథ్యంలో బాంబ్ బెదిరింపుల లేఖ తీవ్ర కలకలం రేపుతోంది. అయితే, ఈ లేఖను ఎవరో తుంటరి వాళ్లు చేసిన పనిగా భావిస్తున్నారు పోలీసులు. అయినప్పటికీ పకడ్బందీగా భద్రతా చర్యలు చేపట్టారు అధికారులు. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న సెక్యూరిటీ సిబ్బంది.. విచారణ చేపట్టారు.

# దేశానికి వేగుచుక్కలా కెసిఆర్

జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పడం ఖాయం

రాజకీయమార్పులకు కెసిఆర్ నాంది పలుకుతారు



పత్తి మార్కెట్లో కొనుగోళ్లను ప్రారంభిచిన మంత్రి జగదీశ్ రెడ్డి

**సూర్యపేట, నవంబర్ 18 (సమ సమాజం):** కేంద్రం అవలంబిస్తున్న కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలు తిప్పికొడుతున్న సీఎం కేసీఆర్ దేశానికి వేగుచుక్కగా కనబడుతున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. దేశ రాజకీయాల్లో కెసిఆర్ గుణాత్మక మార్పుకు నాంది కాబోతున్నారని అన్నారు. మోడీని ఢీకొట్టే దమ్మున్ననేత అని అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పాత వ్యవసాయ మార్కెట్లో పత్తి మార్కెట్ కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ 2లో

# నిజామాబాద్ చౌరస్తాలో చెప్పుతో కొడతా బిడ్డా

నోరు అదుపులో పెట్టుకోకుంటే కొట్టి చంపుతాం

అర్వింద్ వ్యాఖ్యలపై భగ్గుమన్న ఎమ్మెల్సీ కవిత

బాండ్‌పేపర్‌తో పసుపు రైతులను మోసం చేసిన ఘనుడు

కాంగ్రెస్‌లో చేరుతానని అన్నట్లు పచ్చి అబద్దాలు

బిజెపిలో చేరమని ఒత్తిడి తెచ్చిన మాట వాస్తవమే

నా బతుకంతా తెలంగాణ..టీఆర్ఎస్ మాత్రమే

రాజస్థాన్ నుంచి ఫేక్ సర్టిఫికెట్ తెచ్చారు

దీనిపై ఇసికి ఫిర్యాదు చేస్తామన్న కవిత



**హైదరాబాద్, నవంబర్ 18 (సమ సమాజం):** నిజామాబాద్ చౌరస్తాలో చెప్పుతో కొడతా బిడ్డా అని బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్‌ను ఉద్దేశించి టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఘాటుగా హెచ్చరించారు. అడ్డగోలుగా మాట్లాడితే ఊరుకునేది లేదని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఎక్కడ నిలబిడ్డా వెంటపడి ఓడిస్తామని కూడా హెచ్చరించారు. మంచీ,మర్యాద, మనన్న లేకుండా మాట్లాడుతున్న ఎంపీ ధర్మపురి అర్వింద్ తన పట్ల అమానుషంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తనపై అర్వింద్ చేసిన వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున మండిపడ్డారు. కుక్కకాటుకు చెప్పుదెబ్బ అన్న చందంగా బుద్ది చెబుతామని అన్నారు. నిజామాబాద్‌కే అవమానకరంగా ఎంపీ అర్వింద్ ప్రవర్తన ఉందన్నారు. కాంగ్రెస్ మద్దతుతో యాక్సిడెంటల్‌గా అర్వింద్ గెలిచారని అన్నారు. అసెంబ్లీలోని శాసనసభాపక్ష కార్యాలయంలో మీడియాతో కవిత మాట్లాడారు. మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, జీవన్ రెడ్డి,మాగంటి గోపీనాథ్ కూడా పాల్గొన్నారు. ఇవాళ నేను బాధతో మాట్లాడుతున్నా. తెలంగాణ ప్రజలు క్షమించాలి. ప్రజా జీవితంలో ఉన్నప్పుడు నీతి, నిజాయితీ, ఒక పద్ధతి ఉంటుంది. సీఎం కేసీఆర్‌ని అనరాని మాటలు అంటున్నారు. నేను కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు ఖర్గేతో మాట్లాడినట్టు అరవింద్ చెబుతున్నారు. కాంగ్రెస్‌తో కలిసి గెలిచింది నువ్వు. ఇంత వరకూ నేను ఏ ఒక్కరినీ వ్యక్తిగతంగా విమర్శించలేదు. నా గురించి వ్యక్తిగతంగా మాట్లాడితే ఊరుకోను. నా పుట్టుక, నా భవిష్యత్తు తెలంగాణ, టీఆర్ఎస్. బిడ్డా చెప్తున్నా.. గుర్తుపెట్టుకో. వచ్చే ఎన్నికల్లో ఎక్కడి నుంచి పోటీ చేస్తావో చెయ్ వెంటపడి ఓడిస్తాం' అని అన్నారు.పార్లమెంట్‌లో ఎంపీ అరవింద్ పెర్ఫార్మెన్స్ జీరో అని కవిత అన్నారు. తెలంగాణకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై ఏనాడు 2లో

# పరస్పర ముట్టడిలతో ఉద్రిక్తత



ప్రగతిభవన్ ముట్టడికి బిజెవైఎం యత్నం

బిజెపి కార్యాలయం వద్ద అడ్డుకున్న పోలీసులు

కవిత ఇంటి వద్ద బారీగా పోలీసుల మోహరింపు

**హైదరాబాద్, నవంబర్ 18 (సమ సమాజం):** బీజేపీ ఎంపీ అర్వింద్, టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మధ్య వివాదం తారాస్థాయికి చేరింది. మాటలతో మొదలైన వివాదం.. ఇళ్లపై దాడుల వరకు వెళ్లింది. ఉదయం ఎంపీ అర్వింద్ ఇంటిపై టీఆర్ఎస్ కార్యకర్తలు దాడి చేసి విధ్వంసం సృష్టించారు. అర్వింద్ ఇంటిపై దాడిని బీజేపీ నేతలు తీవ్రంగా ఖండించారు.మరోవైపు అర్వింద్ ఇంటిపై దాడికి నిరసనగా బీజేపీ కార్యకర్తలు తెలంగాణ భవన్ ముట్టడికి బయల్దేరగా పోలీసులు వారిని అడ్డుకుని అరెస్ట్ చేశారు. బీజేవైఎం కార్యకర్తలు కూడా ప్రగతి భవన్ ను ముట్టడికి బయల్దేరారు. దీంతో పోలీసులు,బీజేవైఎం కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. బీజేవైఎం ప్రగతిభవన్ ముట్టడి ఉద్రిక్తతలకు దారితీసింది. ప్రగతిభవన్ ముట్టడికి 2లో

## ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

పోలీస్ ఉద్యోగార్థులకు మంత్రి హరీష్ సూచన



**సిద్దిపేట, నవంబర్ 18 (సమ సమాజం):** ఫిజికల్ టెస్ట్‌కు సన్నద్ధమవుతున్న పోలీస్ ఉద్యోగార్థులకు మంత్రి హరీశ్ రావు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఉద్యోగ సాధనలో కీలకమైన దేహ దారుఢ్య పరీక్షకు ప్రతిఒక్కరు తపనతో ప్రాక్టీస్ చేయాలని సూచించారు. సిద్దిపేటలోని మల్టీపర్పస్ హైస్కూల్‌లో 2లో

## ఆందోళన కలిగిస్తున్న బంగారం ధరలు

ఒక్కరోజే 750 రూపాయలు పెరుగుదల



2లో

## 20 నుంచి తెలంగాణ సాహితీ ఫెస్ట్

**హైదరాబాద్, నవంబర్ 18 (సమ సమాజం):** 'తెలంగాణ సాహితి లిటరరీ ఫెస్ట్ -2022' ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రారంభం కానుంది. మూడు రోజులపాటు 20,21,22 తేదీల్లో కొనసాగే ఈ ఫెస్ట్‌ను 'పాటకు జేజేలు' పేరిట నిర్వహించబోతున్నారు. ఈ క్రమంలో కవి గాయకుల సమ్మేళనం, సినిమా పాటల్లోని సాహిత్యంపై చర్చా గోష్టులను 2లో

## ఈడి ముందు హాజరైన ఎమ్మెల్సీ రమణ

అస్వస్థతకు గురికావడంతో ఆస్పత్రికి తరలింపు

**హైదరాబాద్, నవంబర్ 18 (సమ సమాజం):** క్యాసినో కేసులో ఎమ్మెల్సీ ఎల్.రమణ ఈడీ ముందుకు విచారణకు హాజరయ్యారు. అయితే విచారణ జరుగుతుండగానే ఎల్ రమణ అస్వస్థతకు గురయ్యారు. దీంతో వెంటనే ఈడీ అధికారులు ఆయనను ఆసుపత్రికి తరలించారు. కొద్ది రోజుల క్రితం ఆయనకు గుండె ఆపరేషన్ జరిగింది. ఈ క్రమంలోనే నేడు ఆయన ఈడీ విచారణకు మూడు 2లో

## తెలంగాణలో పెరిగిన ధాన్యం ఉత్పత్తులు



కేంద్రం చేతులెత్తేయడంతో ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి

ఆయిల్ పామ్ పండించేలా రైతులకు ప్రోత్సాహం

తెలంగాణ పెట్టుబడులకు అనుకూలం అన్న కెటిఆర్

ఆయిల్ ప్రొడ్యూసర్స్ సమావేశంలో మంత్రి వెల్లడి

**హైదరాబాద్, నవంబర్ 18 (సమ సమాజం):** రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి పెరిగిందని మంత్రి కేటీఆర్ అన్నారు. అయితే తెలంగాణ ధాన్యాన్ని కొనలేమని కేంద్రం చేతులెత్తేసిందని వెల్లడించారు. 2లో

## రామగుండం ఎరువుల ప్యాక్టరీకి మళ్లీ ప్రారంభం ఏమిటో

కేంద్రం తీరుపై మండిపడ్డ వినోద్ కుమార్

**కరీంనగర్, నవంబర్ 18 (సమ సమాజం):** రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం గతంలోనే జరిగిందని.. రాజకీయ వేదికగా బీజేపీ దాన్ని ఉపయోగించుకుందని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ ఆరోపించారు. మోడీ ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ.. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకానికి పెడుతుందని విమర్శించారు. బీజేపీ రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తూ యువతను పక్కదారి 2లో

## సంపాదకీయం

# జనాభా నియంత్రణ తక్షణ ఆవశ్యకత !

ప్రపంచ జనాభా 800 కోట్లకు చేరడం ఒక ఎత్తయితే మనదేశ జనాభా మరింతగా పెరిగి చైనాను అధిగమి స్తుందన్న ఐక్యరాజ్యసమితి లెక్కలు ఆందోళన కలిగించేవిగా ఉన్నాయి. దేశంలో జన విస్ఫోటనంతో ఇప్పటికే ఆహారభద్రత ఆందోళనకరంగా మారింది. నిరుద్యోగం పెరుగుతోంది. వనరులు రోజురోజుకూ హరించుకుపోతున్నాయి. ఆహారధాన్యాలు ఉత్పత్తి అవుతున్నా ఆకలిగొన్నవారు కోట్లలోనే ఉంటున్నారు. ఉన్నవారికే తిండీగుడ్డా, గూడు లేకుండా పోతుంది. దీనికితోడు పట్టణీకరణతో ప్రకృతి ధ్వంసం అవుతోంది. కాలుష్యం పెరుగుతోంది. సహజవనరులపై దాడి జరుగుతోంది. జనాభా నియంత్రణపై దేశంలో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. గతంలో ఇద్దరు లేక ముగ్గురు అన్న నినాదం బాగా ప్రాచర్యం అయ్యింది. మేమిద్దరం..మాకిద్దరు.. అన్న నినాదం కూడా పాతదే. మళ్లీ ఇప్పుడు ఆ నినాదాన్ని విధానంగా తీసుకుని ముందుకు సాగాల్సి ఉంది. జనాభా నియంత్రణ అత్యవసర, తక్షణ చర్యగా మారాలి. కేంద్ర,రాష్ట్రాలు జనాభా నియంత్రణకు తక్షణ చర్యలు తీసుకోవాలి. జనాభా నియంత్రణ అన్నది దేశ విశాల ప్రయోజన చర్యగా గుర్తించాలి. ఇందులో ఎలాంటి భేషజాలకు పోరాదు. ఎలాంటి బుజ్జగింపులకు తావు ఉండరాదు. ఇకపోతే పెరుగుతున్న జీవనప్రమాణాల కారణంగా మరణాల రేటు కూడా తగ్గుతోంది. దీంతో వృద్ధుల సంఖ్య కూడా పెరుగుతోంది. ఈక్రమంలో దేశంలో ఆహారకొరత రాకుండా చూసుకోవాలి. వనరులు దెబ్బతినకుండా చూసుకోవాలి. ఉన్నవారందరికి గాలి,నీరు సక్రమంగా అందుతుందా లేదా అన్నది కూడా అంచనా వేసుకోవాలి. జనభా పెరుగుదల మానవాళి చరిత్రలో ఓ మైలురాయిగా మారిన నేపథ్యంలో నియంత్రణ కూడా మనచేతుల్లోనే ఉందని గుర్తించి ముందుకు సాగాలి. పేద దేశాల్లో జనాభా గరిష్ట స్థాయిలో పెరుగుతూ ఉంటే, ధనిక దేశాల్లో దీనికి భిన్నమైన స్థితి! 800 కోట్ల జనాభాలో ఆసియా, ఆఫ్రికా దేశాలదే సింహభాగం. దానిలోనూ మన దేశానిదే పైచేయి. గడిచిన పన్నెండేళ్లలో భారత్‌లో 17.7 కోట్ల మంది పెరగగా, చైనాలో 7.3 కోట్ల మంది పెరిగారని ఐక్యరాజ్యసమితి పేర్కొంది. ఇదే ఊపులో మరో ఏడాదికి జనాభాలో చైనాను అధిగమించి మన దేశం మొదటి స్థానంలో నిలవనుంది. 2050 నాటికి 170 కోట్ల జనాభాతో భారత్ తొలి స్థానానికి, అదే సమయంలో చైనా జనాభా 130 కోట్లకు పరిమితం కానుందని అంచనా! ప్రపంచ జనాభా 2037 నాటికి 900 కోట్లకు, 2058 నాటికి వెయ్యి కోట్లకు, 2080 నాటికి 1400 కోట్లకు చేరుతుందని భావిస్తున్నారు. ఈలెక్కల అంచనాల మేరకు భారత్‌లోనే జనాభివృద్ధి విపరీతంగా ఉంది. దీనిని అభివృద్ధిగా కంటే తిరోగమనంగానే చూడాలి. జనాభాను పెంచుకుంటూ పోతే వారికి తినదా నికి తిండికూడా పెట్టలేని దౌర్భాగ్యానికి చేరుకోగలమని గుర్తించాలి. ఎవరికి వారు దీనిపై నియంత్రణ పాటించాలి. భూగోళం మీద జీవం ఉనికి ప్రారంభమైనప్పటి నుండి ఈ స్థాయిలో పురోగతి సాధించిన మరో జీవి లేదనడం అతిశయోక్తి కాదు. జంతువుల్లో జంతువుగా మనుగడ కోసం పోరాడిన స్థితి నుండి బుద్ధిజీవిగా మారేంత వరకు మానవజాతి సాగించిన ఈ ప్రయాణం అనితర సాధ్యం! ఈ క్రమంలోనే భూగోళమంతా మనుషులు విస్తరించారు. భిన్న వాతావరణ పరిస్థితులను, ప్రకృతి వైపరీత్యాలను ఎదర్కొని ముందుకు సాగతున్నారు. అయితే, ఈ విస్తరణ భూగోళమంతా ఒకే మాదిరి జరగలేదు. ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా జరిగింది. మనుగడ పోరాటంలో భాగంగా మనిషి సాగించిన వలసలూ జనాభా సంఖ్యను ప్రభావితం చేశాయి. నాగరికత పెరిగిన తరువాత పేదరికం కూడా కుటుంబాలలో సభ్యుల సంఖ్యను ప్రభావితం చేసింది. సంతానం ఎక్కువుంటే సంపాదించే వారి సంఖ్య పెరుగుతుందని అనుకోవడం ఇప్పటికీ వింటూనే ఉంటాం. ఐక్యరాజ్య సమితి తాజాగా విడుదల చేసిన నివేదిక కూడా ఇదే విషయాన్ని చెబుతోంది. జనాభా ఈ స్థాయికి చేరుకోవడం మానవాళికి వరమా..శాపమా అన్న లెక్కలు వేసుకుని, అందుకు అనుగుణంగా ప్రభుత్వాలు ఎటువంటి విధానాలు అవలంబించాలన్నది చర్చచేయాలి. జనాభా విస్ఫోటనం తీవ్ర ఆందోళన కలిగించే అంశం. చైనాలో ఒకప్పుడు వన్ ఆర్ నన్ నినాదం ఇచ్చిన ఆ దేశ ప్రభుత్వం జనాభాను నియంత్రించగలిగింది. ఇప్పుడు ఒకరు, లేదా ఇద్దరు అంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. కొన్ని దేశాల్లో పిల్లలను ఎక్కువగా కనేవారికి అక్కడి ప్రభుత్వాలు అనేక రాయితీలు కల్పిస్తున్నాయి. రష్యాలాంటి చలిదేశాల్లో ఇది ఆహ్వానించదగ్గదే. ప్రస్తుతం మన దేశంలో యువకుల సంఖ్య అత్యధికంగా ఉంది. మరో యాభై ఏళ్ళ తరువాత ఇదే స్థితి ఉంటుందన్న గ్యారంటీ లేదు. పిల్లలను కనాలా..వద్దా అన్నది భార్యాభర్తలే నిర్ణయించుకుంటారు. అయితే ఎంతమందిని కనాలన్నది ప్రభుత్వం నిర్ణయించాలి. దేశంలోని వనరులను, ఆర్థిక స్థితిగతులను బట్టి జనాభా నియంత్రణ ఇప్పుడే తక్షణావసరమైన చర్యగాచూడాలి. పిల్లలను కంటూ పోతే అటు తల్లికి, ఇటు దేశానికి తీరని నష్టం వాటిల్లగలదు. తల్లి ఆరోగ్యం దెబ్బతిన్నట్లుగానే దేశసౌభాగ్యం కూడా దెబ్బతినగలదు. అందువల్ల దేశంలో ఏకీకృత జనాభా విధానం రావాలి. జనాభా నియంత్రణ అన్నది నిరంకుశంగా మారాలి. కొన్నేళ్ల పాటు ఇలా చేస్తూ పోతే తప్ప మన జానాభాను అదుపులో పెట్టుకోలేం. ఇందుకు కేంద్రం తక్షణంగా స్పందించాలి. తక్షణ చర్యలు చేపట్టాలి. జనాభా నియంత్రణ అన్నది యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. ఇందుకు కఠిన చర్యలకు ఉపక్రమించాలి. అలాగే ఇందుకు చట్టం చేసి ముందుకు సాగితేనే దేశం పురోగమించగలదు. యువతను ఇందుకు అనుగుణంగా చైతన్యం చేయాలి.

పృధ్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

# దేశానికి వేగుచుక్కలా కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి) రాష్ట్రానికి ఒక రైతు ముఖ్యమంత్రిగా ఉండడంతో రాష్ట్ర రైతాంగానికి పెద్ద ఊరట అని అన్నారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం లేకున్నా విద్యుత్ రంగంలో తనదైన విధానంతో దేశంలో ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ అని వెల్లడించారు. ప్రజలకు ఒక పూట తిండి పెట్టలేని విధానాలు కేంద్రం అవలంబిస్తుంటే ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు దేశానికి అన్నం పెట్టేలా తెలంగాణను తీర్చిదిద్దారన్నారు. సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమానికి పాటుపడుతూ రాష్ట్ర బడ్జెట్లో 60 శాతం వ్యవసాయానికి కేటాయించారని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి కావలసిన సాగునీరు, పంట పెట్టుబడి, మార్కెట్ సౌకర్యం కల్పించేందుకు విశేష కృషి చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు 20 లక్షల బోర్లతో వ్యవసాయం చేసిన రైతులు నేడు 24 గంటల ఉచిత విద్యుత్ తో తమకున్న భూమిని అంతా వ్యవసాయం చేస్తున్నారన్నారు. రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్ముకునే మార్కెట్లను బీజేపీ ప్రభుత్వం తీసివేయాలని చూస్తే తెలంగాణలో మాత్రం ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టుదలతో మార్కెట్లను నడుపుతున్నామని వివరించారు. ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని, దేశానికి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం చాలా అవసరమని పేర్కొన్నారు.




# పరస్పర ముట్టడిలతో ఉద్రిక్తత



(మొదటి పేజీ తరువాయి) బయలుదేరిన బీజేవైఎం నేతలను బీజేపీ కార్యాలయం వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులకు, బీజేవైఎం కార్యకర్తలకు మధ్య తోపులాట చోటుచేసుకుంది. అర్వింద్ ఇంటిపై దాడికి కవిత, కేటీఆర్ కారణమని.. వారిపై కేసు నమోదు చేయాలని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భానుప్రకాష్ డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రంలో టిఆర్ఎస్ నేతలను తిరగనివ్వమన్నారు. ఇవాళ్టి నుంచి యుద్ధం మొదలైందని చెప్పారు.ఎంపీ అర్వింద్ ఇంటిపై టిఆర్ఎస్ కార్యకర్తలు దాడి నిరసనగా ప్రగతిభవన్ ముట్టడికి బీజేవైఎం పిలుపునిచ్చింది. అటు తెలంగాణ భవన్ వద్ద కూడా భారీగా పోలీసులు మోహరించారు. అలాగే నగరంలోని బీజేపీ కార్యాలయం ముందు భారీగా పోలీసులు మోహరించారు. నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటిపై దాడిని నిరసిస్తూ బీజేవైఎం ఆందోళనకు దిగుతోంది. ఇందులో బీజేపీ కార్యాలయానికి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు చేరుకున్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో బంజారాహిల్స్‌లోని కవిత ఇంటి వద్ద పోలీసులు భద్రత మరింత కట్టుదిట్టం చేశారు. బీజేపీ కార్యకర్తలు దాడి చేసే అవకాశముండటంతో భారీ సంఖ్యలో పోలీసుల్ని మోహరించారు. మరోవైపు అర్వింద్ ఇంటిపై దాడికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు ఆందోళనలు చేస్తున్నారు. కేసీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేస్తున్నారు.

## రామగుండం ఎరువుల ఫ్యాక్టరీకి మళ్లీ ప్రారంభం ఏమిటో

(మొదటి పేజీ తరువాయి) పట్టిస్తుందని మండిపడ్డారు. కరీంనగర్ జిల్లా టీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. బీజేపీ, కాంగ్రెస్ చీకటి ఒప్పందంతోనే హుజురాబాద్ ఉపఎన్నికలో బీజేపీ గెలిచిందని వినోద్ కుమార్ అన్నారు. రాజకీయ ప్రత్యర్థులపై యుద్ధం కొనసాగించాలని.. అసత్య ప్రచారాలను ధీటుగా ఎదుర్కోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీజేపీ అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు ఎండగట్టాలన్నారు. టీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని.. మూడోసారి టీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## తెలంగాణలో పెరిగిన ధాన్యం ఉత్పత్తులు

(మొదటి పేజీ తరువాయి) ఈ క్రమంలో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. రానున్న ఐదారేళ్లలో రైతులు ప్రత్యామ్నా పంటలతో లాభాలు గడించేలా చేస్తామని అన్నారు. హైదరాబాద్ లోని మాదాపూర్ నాలెడ్జ్ సిటీ రోడ్ ఐటీసీ కోహెనూర్‌లో వెజ్ ఆయిల్, ఆయిల్ సీడ్ రంగంపై గ్లోబల్ రౌండ్ టేబుల్–2022 సమావేశం జరిగింది. ఇండియన్ వెజిటబుల్ ఆయిల్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ – ఐవీపీఏ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రులు కేటీఆర్, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, ఐవీపీఏ అధ్యక్షుడు సుధాకర్ దేశాయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఆయిల్ ఉత్పత్తిలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రపంచానికి హైదరాబాద్ వ్యాక్సిన్ క్యాపిటల్‌గా మారిందని మంత్రి కేటీఆర్ అన్నారు. లైఫ్‌సైన్సెస్ రంగంలో నగరం పురోగమి స్తున్నదని చెప్పారు. ప్రపంచ ప్రఖ్యాత సంస్థలన్నీ హైదరాబాద్‌లో తమ కార్యాలయాలను ఏర్పాటు చేసుకున్నాయని వెల్లడించారు. టీఎస్ ఐపాస్‌తో పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు సులభతరం చేశామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 15 రోజుల్లో పరిశ్రమలకు అనుమతులు ఇస్తున్నామని చెప్పారు. అమెజాన్ క్యాంపస్ ఏర్పాటుకు 11 రోజుల్లోనే అన్నిరకాల పర్మిషన్లు ఇచ్చామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరమని చెప్పారు. ఎనిమిదేండ్లలో తెలంగాణలో గ్రీన్ కవర్ 24 శాతం పెరిగిందన్నారు. ఇకపోతే కార్యక్రమంలో వంట నూనెల రంగంలో సుస్థిర, స్వయం సమృద్ధి, ధరలు, మార్కెటింగ్ వంటి అంశాలపై విస్తృత చర్చ జరిగింది. అయితే హిస్టారికల్ ప్రదేశం హైదరాబాద్‌లో ఈ సమావేశం ఏర్పాటు చేసుకోవడం సంతోషమని మంత్రి కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి మలేషియా, థాయిలాండ్ నుండి డెలిగేట్స్ వచ్చారన్న ఆయన.. ఇక్కడి ప్రదేశాలు చూడాలని, పెట్టుబడులు పెట్టాలని కోరారు. తెలంగాణ యంగెస్ట్ స్టేట్ ఇన్ ఇండియా అన్న కేటీఆర్.. ఎనిమిదేళ్లలో ఎంతో పురోగతి సాధించామని స్పష్టం చేశారు. ఇక్కడ నుండే 9 బిలియన్ డోస్ వ్యాక్సిన్ ప్రొడ్యూస్ చేసి, ప్రపంచానికి వ్యాక్సిన్ అందించామని కేటీఆర్ చెప్పారు. హైదరాబాద్ వ్యాక్సిన్ క్యాపిటల్ ఆఫ్ వరల్డ్ అని, వ్యాక్సిన్ సిటీ హబ్ గా హైదరాబాద్ అవతరించిందని తెలిపారు. సెకండ్ లార్జెస్ట్ క్యాంపస్ గా ఎన్నో మల్టీనేషనల్ కంపెనీలు హైదరాబాద్ ని ఎంచుకున్నాయన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు సులభమైన పద్ధతులు అవలంబిస్తున్నామని చెప్పారు. ఆయిల్ ఉత్పత్తిలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని, తెలంగాణలో మీకు అనుమతులు త్వరగా వస్తాయని చెప్పారు. మలేషియా, థాయిలాండ్ నుండి పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కోరారు. తెలంగాణలో ఎనిమిదేళ్ళలో గ్రీన్ కవర్ 24 శాతం పెరిగిందన్న ఆయన... వరల్డ్ లార్జెస్ట్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాళేశ్వరం కేవలం నాలుగేళ్లలో పూర్తి చేశామని చెప్పారు. ప్యాడీ ఉత్పత్తి పెరిగిందని, కేంద్రం తమ ప్యాడీని కొనుగోలు చేయమని చేతులు ఎత్తేసిందని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. వరికి ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహిస్తున్నమన్న ఆయన.. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్ ప్రాంతాల్లో పామాయిల్, వేరుశనగ, పొద్దుతిరుగుడు పంటల పరిశ్రమలకు అనుకూలమని చెప్పారు. వనపర్తి, గద్వాల్, నాగర్ కర్నూల్, నారాయణ్ పేట్, మహబూబ్ నగర్ గ్రౌండ్ నట్ కి అనుకూలమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. తెలంగాణ వ్యవసాయ విధానాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం భారీగా పెరిగిందని వెల్లించారు. తెలంగాణలో ఎక్కడికి పోయినా పచ్చని పంటలే కనిపిస్తున్నాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగు రైతులను ప్రోత్సహిస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

## ఈడి ముందు హాజరైన ఎమ్మెల్సీ రమణ

(మొదటి పేజీ తరువాయి) అంతస్తులు మెట్ల మార్గంలో ఎక్కారు. వెళ్లిన వెంటనే నీళ్లు అడిగినట్టు తెలుస్తోంది. ఆ తరువాత కాసేపటికే అస్వస్థకు గురయ్యారు. శుక్రవారం ఉదయం ఎల్ రమణ ఈడీ విచారణకు బ్యాంక్ స్టేట్‌మెంట్ సహా హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ఈడీ ఆయనను జూన్‌లో నేపాల్‌లో నిర్వహించిన బిగ్ డాడీ ఈవెంట్‌పై ప్రశ్నించినట్టు తెలుస్తోంది. చికోటి ప్రవీణ్ నుంచి తనకు నేపాల్ ఈవెంట్‌కు ఆహ్వానం ఉందని.. కానీ తాను వెళ్లలేదని ఎల్.రమణ చెబుతున్నారు. కాగా.. క్యాసినో కేసులో 18 మంది రాజకీయ నేతలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే తలసాని సోదరులతో పాటు వైసీపీ నేత గరునాథ్‌రెడ్డిని ఈడీ ప్రశ్నించింది. వెగాస్ బై బిగ్ డాడీ పేరుతో స్పెషల్ ఈవెంట్స్‌ను చికోటి ప్రవీణ్ నిర్వహించాడు. మే నెలలో కొన్ని చోట్ల, జూన్‌లో గోవా, నేపాల్‌లో.. భారీగా చికోటి ప్రవీణ్‌కుమార్ ఈవెంట్స్ నిర్వహించాడు. ఈ ఈవెంట్స్‌కు పలువురు రాజకీయ నేతలు హాజరయ్యారు.

## ఇస్రో మరో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం
## నింగిలోకి దూసుకెళ్లిన తొలి ప్రైవేట్ రాకెట్



(మొదటి పేజీ తరువాయి) విజయవంతం కావడం సంతోషంగా ఉందన్నారు. ప్రైవేట్ రాకెట్ ప్రయోగాల్లో ఇది ఆరంభమేనని సోమ్‌నాథ్ అన్నారు. మన అంతరిక్ష ప్రయోగాల్లో కొత్త అధ్యాయానికి నాంది అని కేంద్రమంత్రి జితేంద్ర వ్యాఖ్యానించారు. ఈ ప్రయోగం విజయవంతమైనట్లు శాస్త్రవేత్తలు ప్రకటించారు. ప్రయోగాన్ని వీక్షించేందుకు కేంద్రమంత్రి జితేంద్రసింగ్ హాజరయ్యారు. ఈనెల 12వ తేదీన ప్రయోగం చేపట్టాల్సి ఉండగా వాతావరణం అనుకూలించకపోవడంతో నేటికి వాయిదా పడింది. విక్రమ్–ఎస్ రాకెట్.. సింగిల్ స్టేజ్ సబ్–ఆర్బిటల్ లాంచ్ వెహికల్ కావడం ప్రత్యేకత. ఈ రాకెట్ మూడు పేలోడ్‌లను అంతరిక్షంలోకి తీసుకెళ్లింది. ఈ రాకెట్ కు విక్రమ్‌ఎస్ అని నామకరణం చేశారు. హైదరాబాద్ కు చెందిన స్టార్టప్ సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ, విక్రమ్ –సబ్ ఆర్బిటల్(వీకేఎస్) ఈ ప్రైవేటు రాకెట్‌ను రూపొందించాయి. సింగపూర్, ఇండోనేషియాకు చెందిన విద్యార్థులు విక్రమ్‌ఎస్ ను అభివృద్ధి చేశారు. వచ్చే ఏడాది ప్రయోగించబోతున్న విక్రమ్–1 ఆర్బిటాల్ వాహనంలో ఉపయోగించే 80శాతం సాంకేతికతలను ధృవీకరించడంలో ఈ ప్రైవేటు రాకెట్ ఉపయోగపడనుంది. ఇది మూడు కస్టమర్ పేలోడ్‌లను కలిగి ఉంటుంది.

## ఆందోళన కలిగిస్తున్న బంగారం ధరలు



**హైదరాబాద్, నవంబర్ 18 (సమ సమాజం):** బంగారం ధరలు పరుగులు తీస్తున్నాయి. తగగగ్ఇతే 50,వంద తగ్గుతూ పెరిగే మాత్రం..వందలు, వేలల్ఓ పెరుగుతూ బంగారం ప్రియులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. భారత్ బులియన్ మార్కెట్‌లో బంగారం ధర పరుగులు పెడుతోంది. గురువారం కాస్త తగ్గిన బంగారం ధర నేడు మాత్రం షాకిచ్చింది. ఈ నెలలో ఇంత పెద్ద మొత్తంలో పెరగడం ఇది రెండో సారి. దీపావళి తర్వాత నుంచి బంగారం ధర చాలా తక్కువ రోజులు మినహా మొత్తంగా పెరుగుతూనే ఉంది. శుక్రవారం న దేశంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై ఏకంగా రూ.750 వరకు పెరుగగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధరపై రూ.820 వరకు పెరిగింది. ఇక వెండి ధర మాత్రం కొన్ని నగరాల్లో స్థిరంగా ఉండగా.. మరికొన్ని నగరాల్లో మాత్రం తగ్గింది. ఇక దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర (10 గ్రాములు) రూ.48,750.. 24 క్యారెట్ల బంగారం ధర (10 గ్రాములు) రూ.53,180గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల బంగారం ధర (10 గ్రాములు) రూ.48,750.. 24 క్యారెట్ల బంగారం ధర (10 గ్రాములు) రూ.53,180 ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర (10 గ్రాములు) రూ. 49,500.. 24 క్యారెట్ల బంగారం ధర (10 గ్రాములు) రూ.54,000 ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల బంగారం ధర (10 గ్రాములు) రూ. 48,800.. 24 క్యారెట్ల బంగారం ధర (10 గ్రాములు) రూ.53,230, కేరళలో 22 క్యారెట్ల బంగారం ధర (10 గ్రాములు) రూ.48,750.. 24 క్యారెట్ల బంగారం ధర (10 గ్రాములు) రూ.53,180 ఉంది. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర (10 గ్రాములు) రూ. 48,750.. 24 క్యారెట్ల బంగారం ధర (10 గ్రాములు) రూ.53,180, ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం ధర (10 గ్రాములు) రూ. 48,900.. 24 క్యారెట్ల బంగారం ధర (10 గ్రాములు) రూ.53,350గా ఉంది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.67,200, విజయవాడలో కిలో వెండి ధర రూ.67,200,విశాఖలో కిలో వెండి ధర రూ.67,200 ఉంది. చెన్నైలో కిలో వెండి ధర రూ.67,200,బెంగళూరులో కిలో వెండి ధర రూ.67,200, కేరళలో కిలో వెండి ధర రూ.67,200, ముంబైలో కిలో వెండి ధర రూ.62,000, ఢిల్లీలో కిలో వెండి ధర రూ.62,000, కోల్‌కతాలో కిలో వెండి ధర రూ.62,000గా ఉంది.

# నిజామాబాద్ చౌరస్తాలో చెప్పుతో కొడతా బిడ్డా




(మొదటి పేజీ తరువాయి) ప్రశ్నించలేదని చెప్పారు. పసుపు బోర్డు తెస్తానని బాండ్ పేపర్ రాసిచ్చి రైతులను మోసం చేశాడని మండిపడ్డారు. ఎంపీ అరవింద్ ఫేక్ సర్టిఫికెట్లపై ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. మరోవైపు ఎమ్మెల్సీ కవితపై ఎంపీ అరవింద్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా.. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే కాలనీలో గల అరవింద్ ఇంటిని జాగృతి, టీఆర్ఎస్, టీఆర్ఎస్వీ కార్యకర్తలు ముట్టడించారు. మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. పనితీరు, ప్రవర్తన ఈ రెండూ అర్వింద్‌కు లేవన్నారు. మూడున్నరేళ్లలో కేవలం 60 ప్రశ్నలు మాత్రమే అడిగారన్నారు. మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత భావోద్వేగానికి లోనయ్యారు. గద్గద స్వరంతో మాట్లాడారు. తెలంగాణ సమస్యలపై పార్లమెంట్ లో అర్వింద్ ప్రశ్నించిన పాపాన పోలేదన్నారు. బాండ్ పేపర్ రాసిచ్చి మోసం చేశాడని రైతులు ఆరోపిస్తున్నారన్నారు. బాండ్‌పేపర్ రాసిచ్చిన అర్వింద్‌పై.. ఫిర్యాదు చేస్తామని రైతులు అంటున్నారన్నారు. ఇంకా కవిత మాట్లాడుతూ.. 'అర్వింద్‌పై పోటీ చేసిన అభ్యర్థిగా నేనే ఆయనపై ఫిర్యాదు చేస్తా. నేను కాంగ్రెస్‌లోకి వెళ్తానని అసత్యాలు ప్రచారం చేశారు. నా పుట్టుక, బతుకు తెలంగాణ. నేను ఏనాడూ వ్యక్తిగత దూషణలకు పోలేదు. అర్వింద్ వ్యక్తిగత దూషణలు, అసత్య ప్రచారాలు మానుకోవాలి. ఇంకోసారి పిచ్చిపిచ్చిగా మాట్లాడితే.. నిజామాబాద్ చౌరస్తాలో చెప్పుతో కొడతా. నోటికొచ్చినట్లు మాట్లాడితే మెత్తగా తంతాం. నోరు అదుపులో పెట్టుకోకుంటే అర్వింద్‌ను తరిమికొడతాం. కొట్టి చంపుతం బిడ్డ.. రాజకీయం చెయ్.. ఇష్టం వచ్చినట్లు మాట్లాడవద్దు. అర్వింద్ ఎక్కడ పోటీ చేసినా.. వెంటబడి ఓడిస్తా. పసుపుబోర్డ్ తేలేని అర్వింద్... రైతుల కాళ్లు పట్టుకుని క్షమాపణ చెప్పాలి. బాధతో మాట్లాడుతున్నాను.. ప్రజలు తప్పుగా భావిస్తే క్షమించాలి' అని పేర్కొన్నారు. బీజేపీలో చేరాలంటూ తనకు చాలా ప్రపోజల్స్ వచ్చాయని.. అయితే తాను రానని స్పష్టం చేశానని టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వెల్లడించారు. బీజేపీ, దాని అనుబంధ సంఘాలు, సైద్ధాంతిక సంస్థల నుంచి తనకు ఈమేరకు ఆహ్వానాలు అందాయన్నారు. తెలంగాణలోనూ షిండే మోడల్ లో తిరుగుబాటు చేయాలని తనకు చెప్పారని వివరించారు. వాటన్నింటిని తాను నిర్ద్వంద్వంగా తిరస్కరించానని కవిత స్పష్టం చేశారు. నేను కాంగ్రెస్ తో టచ్ లో ఉన్నానని కాంగ్రెస్ సెక్రటరీ చెప్పాడంట.. మరి అరవింద్ ఎందుకు కాంగ్రెస్‌కు టచ్‌లో ఉన్నట్టు ? అని కవిత ప్రశ్నించారు. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే తో అందరికీ ఫ్రెండ్ షిప్ ఉంటది..అందరూ మాట్లాడుతరు అని వ్యాఖ్యానించారు. బీజేపీ ఎంపీ అర్వింద్ లైన్ దాటి మాట్లాడితే ఊరుకోమని ఆమె హెచ్చరించారు. కాంగ్రెస్ మద్దతు అనుకోకుండా అర్వింద్ ఎంపీ అయ్యారని చెప్పారు. అర్వింద్ మాట్లాడే భాష వల్ల నిజామాబాద్ పరువు పోతోందన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ ఎంపీలు యావరేజ్ గా 20 డిబేట్లలో పాల్గొంటే.. ఎంపీ అర్వింద్ కేవలం 5 చర్చల్లోనే పాల్గొన్నారని తెలిపారు. పార్లమెంట్ లో రాష్ట్రానికి చెందిన ఏ ఒక్క అంశంపై అర్వింద్ గొంతెత్తి మాట్లాడలేదని మండిపడ్డారు. ఫేక్ సర్టిఫికెట్ తో రాజస్థాన్ లోని ఒక యూనివర్సిటీలో అర్వింద్ చదువుకొని వచ్చారని.. దీనిపై ఎన్నికల కమిషన్ లో ఫిర్యాదు చేస్తానన్నారు. ఇంకోసారి తాను అర్వింద్ పై ప్రెస్ మీట్ పెట్టనని కవిత తేల్చి చెప్పారు.

## సైన్స్ ల్యాబ్‌లో గ్యాస్ లీక్

**సొమ్మసిల్లి పడిపోయిన విద్యార్థులు**

**హైదరాబాద్, నవంబర్ 18 (సమ సమాజం):** సికింద్రాబాద్ మారేడ్ పల్లి కస్తూర్బా కాలేజీలో గ్యాస్ లీకై పలువురు విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. గ్యాస్ ప్రభావంతో విద్యార్థినులు సొమ్మసిల్లి పడిపోయారు. సైన్స్ ల్యాబ్ లో కెమికల్ గ్యాస్ లీక్ కావడంతో విద్యార్థినులు భయంతో పరుగులు తీశారు. ఘాటు వాసన కారణంగా కొందరు స్పృహ తప్పి పడిపోయారు. గ్యాస్ పీల్చడంతో 8 మంది విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. సమాచారం తెలుసుకున్న కాలేజీ యాజమాన్యం విద్యార్థినులను దగ్గరలోని హాస్పిటల్‌కు తరలించి చికిత్స ఇప్పిస్తున్నారు.

# ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి) పోలీసు కానిస్టేబుల్, ఎస్ఐ అభ్యర్థులకు జరుగుతున్న ఉచిత శారీరక దృఢత్వ శిక్షణ కేంద్రాన్ని మంత్రి హరీశ్ రావు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాలు, ఉడకబెట్టిన కోడిగుడ్లు పంపిణీ జరుగుతున్న తీరు, పీఈటీలు ఇస్తున్న శిక్షణ గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. పోలీసు ఉద్యోగం సాధించాలనుకునేవారు కేసీఆర్ ఉచిత శిక్షణ ద్వారా అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. నిష్ణాతులైన పీఈటీలతో అభ్యర్థులకు క్రమం తప్పకుండా సరైన శిక్షణ ఇప్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. కాగా, అనుకున్నదానికంటే ఎక్కువగా అభ్యర్థులు వచ్చారని నిర్వాహకులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అయితే అందరికీ మంచి పౌష్టికాహారాన్ని, శిక్షణను అందించాలన్నారు.

### 20 నుంచి తెలంగాణ సాహితీ ఫెస్ట్

(మొదటి పేజీ తరువాయి)
నిర్వహించనున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని ప్రజా వాగ్గేయకారులు, పాటల రచయితలు, కవులు, విమర్శకులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలంగాణ సాహితీ ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి తెలిపారు. పాటలు, వాటి నేపథ్యం, కవుల పరిచయం, అభినందనలు తదితర కార్యక్రమాలను మూడు రోజులపాటు నిర్వహిస్తామని వెల్లడించారు. ఆదివారం ఉదయం 10.30 గంటలకు ఫెస్ట్‌ను ప్రారంభిస్తామని వివరించారు.

# స్థాయిని మరచి మాట్లాడుతున్న ఎంపి అరవింద్

**నోరు అదుపులో పెట్టుకుంటే మంచిది**

**మంత్రి సత్యవతి రాథోడ్ హెచ్చరిక**



**హైదరాబాద్, నవంబర్ 18 (సమ సమాజం):** తెలంగాణకే అవమానకరంగా బిజెపి ఎంపీ అరవింద్ ప్రవర్తన ఉందని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. చాలా సందర్భాల్లో అరవింద్ తన స్థాయి మరిచి మాట్లాడారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్‌ను అనరాని మాటలు అంటున్నారు. అరవింద్ నోరు అదుపులో పెట్టుకోవాలని సత్యవతి హెచ్చరించారు. నిరాధార ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని చెప్పారు. నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్‌పై మంత్రి సత్యవతి రాథోడ్ మండిపడ్డారు. ఎమ్మెల్సీ కవితపై అరవింద్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. ఎంపీ స్థానంలో ఉండి అనుచిత వ్యాఖ్యలు చేయడం, అవమానకరంగా మాట్లాడడం అరవింద్ దిగజారుడు చర్యలకు నిదర్శనం అని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో ఎంపీ అరవింద్ తెలంగాణకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై ఏనాడు మాట్లాడలేదన్నారు. పసుపు బోర్డు తెస్తానని బాండ్ పేపర్ రాసిచ్చి రైతులను మోసం చేసిన వ్యక్తి అరవింద్. అలాంటి వ్యక్తి నిరాధారణ ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎంపీ అరవింద్ సీఎం కేసీఆర్‌కు, ఎమ్మెల్సీ కవితకు క్షమాపణ చెప్పాలని సత్యవతి డిమాండ్ చేశారు.

# అర్వింద్ ఇంటిపై టిఆర్ఎస్ దాడి

## మండిపడ్డ బిజెపి నేత వివేక్



**హైదరాబాద్, నవంబర్ 18 (సమ సమాజం):** బీజేపీ ఎంపీ అర్వింద్ ఇంటిపై దాడిని ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి ఖండించారు. అర్వింద్ ఇంటిపై దాడి చేసింది తెలంగాణ వ్యతిరేకులేనని అన్నారు. పోలీసుల సహాయంతో టీఆర్ఎస్ గుండాలు అర్వింద్ ఇంటిపై దాడి చేశారని ఆరోపించారు. డీ.శ్రీనివాస్ సతీమణి ఇంట్లో ఉన్నప్పుడు ఇంట్లోకి చొరబడి విధ్వంస సృష్టించడం దారుణమన్నారు. సమయం వచ్చినప్పుడు టీఆర్ఎస్ కు, కేసీఆర్ కు సరైన గుణపాఠం చెబుతామన్నారు. 2004లో టీఆర్ఎస్, కాంగ్రెస్ పొత్తులో డీఎస్, కాకా వెంకటస్వామి కీలక పాత్ర పోషించారని వివేక్ వెంకటస్వామి అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని, ఉద్యమాన్ని రాజశేఖర్ రెడ్డి వ్యతిరేకించినప్పటికీ డీఎస్, వెంకటస్వామి కేసీఆర్ కు మద్దతు ఇచ్చారన్నారు. తెలంగాణ ఉద్యమంలో డీఎస్, వెంకటస్వామి పాత్ర కీలకమని అన్నారు. కేటీఆర్, టీఆర్ఎస్ నాయకులు, తెలంగాణ వ్యతిరేకులు తనపై దుష్ప్రచారం చేస్తున్నారని వివేక్ వెంకటస్వామి విమర్శించారు.

# సాంకేతిక సాయంతో అడవిబిడ్డలకు చేయూత

## అటవీ శాఖ చర్యలు తీసుకుంటుందన్న మంత్రి ఇంద్రకరణ్



**హైదరాబాద్, నవంబర్ 18 (సమ సమాజం):** రాష్ట్రంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అటవీ ప్రాంత అభివృద్ధికి, అడవిపై ఆధారపడ్డ అట్టడుగు వర్గాలకు ఆర్థిక చేయూతను అందించే విధంగా అటవీ శాఖ చర్యలు తీసుకుంటుందని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. యూఎస్ ఎయిడ్ , కేంద్ర అటవీ పర్యావరణ శాఖల సంయుక్త భాగస్వామ్యంతో చేపట్టిన ఫారెస్ట్ ప్లస్ 2.0 కార్యక్రమంలో భాగంగా డెసిషన్ సపోర్ట్ సిస్టం- ఆగ్రోఫారెస్ట్రీ వెబ్ పోర్టల్, కమ్యూనిటీ బేస్డ్ ఎకో సిస్టం టూరిజం, ఆగ్రోఫారెస్ట్రీ టూల్ అండ్ షేరింగ్ ఆఫ్ ల్యాండ్‌స్కేప్ మేనేజ్‌మెంట్, ప్లానింగ్ అండ్ వర్కింగ్ ఎ÷-లాన్ మాన్యువల్ ను మంత్రి లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. అటవీ అభివృద్ధి, అడవుల పునరుజ్జీవనం, హరితహారం కార్యక్రమంలో భాగంగా పచ్చదనం పెంపు కోసం తెలంగాణ ప్రభుత్వం కోసం చేస్తున్న కృషిని వివరించారు. నీటిపారుదల ప్రాజెక్టులు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, చెక్ డ్యాంల నిర్మాణం లాంటి నీటి వనరుల సంరక్షణ చర్యల వల్ల భూగర్భ జలాల మట్టం పెరిగిందన్నారు. హరితహారం కార్యక్రమం ద్వారా తెలంగాణ హరిత రాష్ట్రంగా మారుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూఎస్ కాన్సులేట్, పాలిటిక్స్ అండ్ ఎకానమిక్స్ చీఫ్ షాన్ రూత్, హైదరాబాద్, అటవీ శాఖ స్పెషల్ సీఎస్ శాంతికుమారి, పీసీసీఎఫ్ అండ్ సీఈవో (కంపా) లోకేష్ జైస్వాల్, యూఎస్ ఎయిడ్ ఇండియా సీనియర్ ఫారెస్ట్రీ అడ్వైజర్ వర్గీస్ పాల్, ఫారెస్ట్ ప్లస్ 2.0 చీఫ్ ఆఫ్ పార్టీ ఉజ్వల్ ప్రధాన్, మెదక్ అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్, ఫారెస్ట్ ప్లస్ రీజనల్ డైరెక్టర్ జి. సాయిలు, అటవీ శాఖ సర్కిల్ హెడ్ లు, అన్ని జిల్లాల అటవీ అధికారులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ విజయాలు పేర అబద్ధాలు ప్రచారం

## సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీసీ రాఘవులు



**హైదరాబాద్, నవంబర్ 18 (సమ సమాజం):** ప్రధాని నరేంద్ర మోదీ గొప్ప విజయాలు సాధించినట్లుగా జీ-20 సమావేశంలో కథనాలు ప్రచారం చేస్తున్నారని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీసీ రాఘవులు విమర్శించారు. జీ-20 పూర్తిగా ఫెయిల్యూర్ అని, దాని లక్ష్యం నెరవేరదన్నారు. సంపన్న దేశాలు వడ్డీ రేట్లు పెంచుకుంటుపోతున్నాయని, దీంతో మనం సైతం పెంచాల్సి వచ్చిందన్నారు. దీంతో దేశం తీవ్ర ఇబ్బందులు పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పర్యావరణ సదస్సులో సంపన్న దేశాలు పర్యావరణాన్ని నాశనం చేస్తున్నాయని మండిపడ్డారు. అంతర్జాతీయ స్థాయిలో ఈ సమావేశంలో వారిపై ఒత్తిడి చేయాల్సిందన్న ఆయన.. ఈ విషయంలో విఫలం అయ్యారని ఆరోపించారు. ఇంగ్లండ్ వలస వచ్చే వారిని తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని, మొన్న రాజీనామా చేసిన మంత్రి ఆసియన్ వారిపై వివక్ష చూపించారని విమర్శించారు. రిషి సునాక్ అంతకు మించి వ్యవహరిస్తున్నారన్నారు. గుజరాత్ ఎన్నికల్లో అభివృద్ధి చూసి ఓటేయాలని చెప్పే సిద్దాంతం నుంచి.. మతాన్ని చూసి ఓటేయాలని చెప్పే పరిస్థితి వచ్చిందన్నారు. అక్కడ గతంలో సాధించిన విజయాలు.. ఇప్పటి విజయాలు ఎక్కడా చెప్పడం లేదని, వెల్ఫేర్ స్కీమ్స్‌పై చులకన చేసి ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. మీడియా సమావేశంలో తమ్మినేని కూడా పాల్గొన్నారు.

# గుజరాత్ సంస్కృతిని అవమానిస్తున్న కాంగ్రెస్

## బిజెపి అభ్యర్థి హార్దిక్ పటేల్



**గాంధీనగగర్, నవంబర్ 18 (సమ సమాజం):** గుజరాత్ ప్రజలు కాంగ్రెస్ మాటలు వినేందుకు సిద్ధంగా లేరని గుజరాత్÷-లోని విరామ్‌గామ్ బీజేపీ అభ్యర్థి హార్దిక్ పటేల్ అన్నారు. గుజరాతీయులను కాంగ్రెస్ పార్టీ తరచూ అవమాని స్తోందని.. తాను ఆ పార్టీలో నుంచే వచ్చానని గుర్తు చేశారు.ఎన్నికల ప్రచారం సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ వైఖరిని చూసిన గుజరాత్ ప్రజలు ఎప్పటికీ కాంగ్రెస్ పార్టీని అంగీకరించరని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోపాటు అమ్ ఆద్మీ పార్టీ కూడా గుజరాత్ సంస్కృతి, సంప్రదాయాలకు పూర్తి వ్యతిరేకంగా ఉందన్నారు. ఎన్నికల ప్రచారంలో తాము ఉచిత కరెంట్ ఇస్తామని ఆప్, కాంగ్రెస్ రెండు పార్టీలు చెప్పుకుంటున్నాయని ఎద్దేవా చేసిన ఆయన ఇప్పటికే బీజేపీ ప్రభుత్వం గుజరాత్ లో ఉచిత కరెంట్ అందిస్తుందన్నారు. గుజరాత్ రాష్ట్రంలో ప్రతి ఇంటికి సోలార్ ప్యానెల్ ఉందని హార్ధిక్ పటేల్ గుర్తు చేశారు

# దళితబంధులో ఎమ్మెల్యేల ప్రమేయం ఎందుకు

## హైకోర్టు తీర్పు కనువిప్పు కావాలి: ఉత్తమ్



**హైదరాబాద్, నవంబర్ 18 (సమ సమాజం):** దళిత బంధు పథకంపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును కాంగ్రెస్ పార్టీ స్వాగతించింది. ఈ విషయంపై శుక్రవారం కాంగ్రెస్ ఎంపీ, మాజీ టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ ప్రీతమ్ లు ఓ ప్రకటన విడుదల చేశారు. స్థానిక టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చౌక బారు రాజకీయ లాభాల కోసం దళిత బంధు పథకాలను దుర్వినియోగం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఇప్పుడు హైకోర్టు దళిత బంధు కోసం ఎమ్మెల్యేల సిఫారసు అవసరం లేదని స్పష్టం చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశరచిన కమిటీ మాత్రమే దరఖాస్తులను పరిశీలించాలనిసూచించిందని వారు చెప్పారు. ÷ఖఆర్ఎస్ పార్టీలో సభ్యులు కానందున దళిత బంధు పథకం కోసం వరంగల్ జిల్లా కలెక్టర్ దరఖాస్తును పరిగణనలోకి తీసుకోలేదని ఫిర్యాదుతో జన్ను నూతన్ బాబు, మరో ముగ్గురు హైకోర్టును సంప్రదించినట్లు వారు చెప్పారు. కమిటీలు తప్పనిసరిగా అధికారులను మాత్రమే కలిగి ఉండాలని, ఇప్పుడు ఉన్నట్లుగా టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఉండకూడదని వారు సూచించారు. పిటిషనర్లు తాము విద్యా వంతులమని, నిరుద్యోగులమని ఈ పథకం కింద ఆర్థిక సహాయం పొందడానికి అర్హులని అన్నారు. ఈ విషయమై వారు హైకోర్టులో పిటిషన్ వేయగా అది పరిశీలించిన తరువాత జస్టిస్ పీ మాధవి దేవి పిటిషనర్లు దాఖలు చేసిన దరఖాస్తులను ప్రాధాన్యతకు అనుగుణంగా ధృవీకరణ, పరిశీలన కోసం తగిన కమిటీకి సూచించాలని ఆదేశించారు. ÷ఖఆర్ఎస్ ఎమ్మెల్యే సిఫారసు లేనప్పుడు దళిత బంధు దరఖాస్తులను నిరాకరించినట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ తీసుకున్న నిర్ణయంతో ఎగ్జిక్యూటివ్ ను నియంత్రించడానికి పాలక పార్టీ ఎలా ప్రయత్నిస్తుందో బహిర్గతం చేసిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఇంకా చాలా మంది ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు టీఆర్ఎస్ కార్యకర్తల్లాగా పనిచేస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు ఎటువంటి ప్రాముఖ్యతను ఇవ్వడం లేదని అన్నారు. కొందరు ఐఏఎస్ అధికారులు కేసీఆర్ కు పాదాభివందనం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇటీవల హెల్త్ డైరెక్టర్ జి. శ్రీనివాస్ రావు సీఎం కేసీఆర్ కు పాదాభివందనం చేసారని.. అలాంటి అధికారులు తమ పనిని నిజాయితీగా పారదర్శకంగా చేయలేరని ఉత్తమ్ వ్యాఖ్యానించారు. దళిత బంధు లబ్దిదారులను ఎన్నుకోవటానికి గ్రామ సభకు అధికారం ఇవ్వాలనే డిమాండ్ ను ఆయన పునరుద్ఘాటించారు. 2023 లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సిద్ధంగా ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు

# ఎంపి ధర్మపురి అర్వింద్ నివాసంపై టిఆర్ఎస్ దాడి



కవితపై వ్యాఖ్యలకు నిరసనగా దాడి..దిష్టిబొమ్మ దగ్ధం

ఖబర్దార్ అంటూ ఎంపి అర్వింద్‌కి హెచ్చరికలు

కెసిఆర్, కెటిఆర్, కవిత ఆదేశాలతో దాడులన్న అర్వింద్

ప్రధాని మోడీ, అమిత్ షాలకు ఘటనపై ట్వీట్

పిరికిపంద చర్యగా అభివర్ణించిన బిజెపి నేత డికె అరుణ



**హైదరాబాద్, నవంబర్ 18 (సమ సమాజం):** ఎంపీ ధర్మపురి అర్వింద్ ఇంటి వద్ద టీఆర్ఎస్ కార్యకర్తలు విధ్వంసం సృష్టించారు. ఆయన ఇంటిపై దాడికి తెగబడ్డారు. ఎమ్మెల్సీ కవితపై అర్వింద్ వివాదాస్పద వ్యాఖ్యలకు చేశారంటూ రెచ్చిపోయారు. బంజారాహిల్స్ లోని అర్వింద్ నివాసంలోకి చొరబడ్డ టీఆర్ఎస్ కార్యకర్తలు కిటికీల అద్దాలు పగులగొట్టారు. ఆయన ఇంటి ముందు దిష్టిబొమ్మ దహనం చేశారు. ప్రస్తుతం ఎంపీ అర్వింద్ నిజామాబాద్‌లో ఉన్నారు. సీఎం కేసీఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కవితపై ఎంపీ అర్వింద్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని టీఆర్ఎస్ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. ఢిల్లీ లిక్కర్ స్కాంతో సంబంధమున్న కవితకు బీజేపీలో చోటు లేదని అన్నారు. ఆమెను తీసుకొస్తామన్న వారిని కూడా ఉపేక్షించమని చెప్పారు. అలా తీసుకొచ్చే వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ను డిమాండ్ చేస్తానని అర్వింద్ చెప్పారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీతో కవిత టచ్ లో ఉన్నారని ఆయన ఆరోపించారు. టీఆర్ఎస్ కార్యకర్తల దాడిపై ఎంపీ ధర్మపురి అర్వింద్ స్పందించారు. కేసీఆర్, కేటీఆర్, కవిత ఆదేశాల మేరకే హైదరాబాద్ లోని తన నివాసంపై టీఆర్ఎస్ గూండాలు దాడి చేశారని ఆరోపించారు. ఇంట్లో వస్తువులు పగలగొడుతూ బీభత్సం సృష్టించారని వాపోయారు. ఇంట్లో ఉన్న తన తల్లిని బెదిరించారని ఆవేదన వ్యక్తం చేస్తూ పీఎంఓ, ప్రధాని నరేంద్రమోడీలను ట్యాగ్ చేస్తూ ట్వీట్ చేశారు. ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్ తో టచ్?లో ఉన్నారంటూ ఎంపీ అర్వింద్ చేసిన వ్యాఖ్యలపై టీఆర్ఎస్ కార్యకర్తలు రెచ్చి పోయారు. ఎంపీ నివాసం వద్ద విధ్వంసం సృష్టించారు. ఆయన దిష్టి బొమ్మ దహనం చేయడంతో పాటు ఇంట్లోకి దూసుకెళ్లి అద్దాలు, ఫర్నీచర్ ధ్వంసం చేశారు. టీఆర్ఎస్ ఇంట్లో ఉన్న వారిని భయభ్రాంతులకు గురిచేశా ధర్మపురి అర్వింద్ ఇంటిపై దాడిని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ తీవ్రంగా ఖండించారు. అర్వింద్ నివాసంపై టీఆర్ఎస్ గుండాలు దాడి చేయడం సిగ్గుచేటని అన్నారు. బీజేపీ కార్యకర్తలు కేవలం ధర్నాకు సిద్ధమైతేనే అరెస్ట్ చేసి కేసులు నమోదుచేసే పోలీసులు మరి ఇప్పుడేం కేసులు బుక్ చేస్తారో చెప్పాలని అన్నారు. ఈ దాడికి ప్రధాన కారకురాలైన ఎమ్మెల్సీ కవితపై కూడా పోలీసులు కేసు నమోదుచేయాలని డీకే అరుణ డిమాండ్ చేశారు. ఎంపీ ధర్మపురి అర్వింద్ కుటుంబానికి టీఆర్ఎస్ నుంచి ప్రాణహాని ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. ఆయన ఇంటిపై టీఆర్ఎస్ కార్యకర్తలు దాడికి దిగడం దీనికి సంకేతమని అన్నారు.ఎమ్మెల్సీ కవితపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఇంటిపై టీఆర్ఎస్ కార్యకర్తలు దాడి చేసి విధ్వంసం సృష్టించారు. కిటికీలు, కారు అద్దాలు ధ్వంసం చేశారు. ఇంట్లోకి చొరబడి ఫర్నీచర్ ధ్వంసం చేశారు.

# ఫోటో ఫెస్టివల్ ప్రారంభించిన మంత్రి



**హైదరాబాద్, నవంబర్ 18 (సమ సమాజం):** హైదరాబాద్ స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో ఎనిమిదవ ఎడిషన్ ఆఫ్ ఇండియన్ ఫోటో ఫెస్టివల్-2022 ను రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ ఫోటో ఫెస్టివర్ రెడురోజుల పాటు కొనసాగనుంది. ఈ ఫోటోగ్రఫీ ఫెస్టివల్‌లో 40 దేశాల నుంచి 350 మందికి పైగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న ఫోటోగ్రాఫర్లు తీసిన 1500 ఫోటోలను ప్రదర్శనలో ఉంచారు. ఈ కార్యక్రమంలో స్టేట్ గాలరీ ఆఫ్ ఆర్ట్ డైరెక్టర్ డా. లక్ష్మి, నిర్వాహకులు అక్విన్ మాథ్యూస్, మున్సిపల్ శాఖ మాజీ జాయింట్ డైరెక్టర్ వందన్ కుమార్, హాకీ అసోసియేషన్ చైర్మన్ కొండ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంలో హెటిరో కంపెనీకి చుక్కెదురు

## కేసు కొట్టేసేందుకు సుప్రీం నిరాకరణ



**న్యూఢిల్లీ, నవంబర్ 18 (సమ సమాజం):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సీఎం జగన్ అక్రమాస్తుల కేసులో హెటిరో కంపెనీకి చుక్కెదురైంది. హెటిరోపై దాఖలైన కేసును కొట్టివేయడానికి ధర్మాసనం నిరాకరించింది. వైఎస్ జగన్ అక్రమాస్తుల కేసుల్లో తమపై దాఖలైన కేసును క్వాష్ చేయాలని హెటిరో కంపెనీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ÷ఎక్రవారం హెటిరో పిటీషన్ పై విచారణ చేపట్టింది సుప్రీం. జగన్ అక్రమాస్తులకు సంబంధించిన కేసు ప్రస్తుతం సీబీఐ కోర్టులో నడుస్తోందని, ఈ కేసును సీబీఐ దాఖలు చేసినప్పుడు హెటిరో కంపెనీని కూడా సీబీఐ పక్కాగానే చార్జ్ షీట్ దాఖలు చేసిందని సుప్రీం కోర్టు పేర్కొంది.ఇవన్నీ దాచేస్తే దాగని నిజాలని ధర్మాసనం పేర్కొంది. జగన్ అక్రమాస్తుల కేసులో హెటిరో కంపెనీ విచారణను ఎదుర్కోవాల్సిందేనని న్యాయస్థానం స్పష్టం చేసింది. కేసును కొట్టేయాలన్న హెటిరో అభ్యర్ధనను సుప్రీంకోర్టు తిరస్కరించింది.ఈ కేసులో హెటిరో కంపెనీ విచారణ ఎదుర్కోవాల్సిందే అని ధర్మాసనం పేర్కొంది. కాగా గత ఏడాది ఈ కేసులో హెటిరో గ్రూప్ ను తొలగించాలన్న పిటిషన్ ను తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. అయితే దీనిని సవాల్ చేస్తూ హెటిరో సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

# ఓబిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ

## ప్రధాని మోడీని కోరుతూ కెటిఆర్ ట్వీట్



**హైదరాబాద్, నవంబర్ 18 (సమ సమాజం):** ఓబీసీలకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. మంత్రిత్వ శాఖ ఏర్పాటు కోసం 2004 నుంచి కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఆయన ఆధ్వర్యంలో ఓబీసీ సంఘాలు నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌ను కలిశాయని గుర్తుచేశారు. అయినప్పటికీ తమ డిమాండ్‌ను యూపీఏ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఓబీసీ మంత్రిత్వ శాఖ కోసం ప్రధాని మోదీని కూడా కోరామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఇప్పటికైనా ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేసి, 2023 బ్జడెట్‌లో నిధులు కేటాయిస్తుందని ఆశిస్తున్నామని అన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీకి మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు.అంతకుముందు 2004 సంవత్సరంలోనూ ఇవే విజ్ఞప్తులతో కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ఓబీసీ నాయకుల బృందం నాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ను కలిసిందని మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు. కేంద్రంలో ఓబీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేయాలని ఆ బృందం కోరినప్పటికీ.. నాటి యూపీఏ సర్కారు పెడచెవిన పెట్టిందని తెలిపారు. 2004లో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ను కేసీఆర్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కలిసిన ఫొటోలను పోస్ట్ చేస్తూ.. కేటీఆర్ పై వ్యాఖ్యలు చేశారు. ఈ ట్వీట్ కు 'ఓబీసీ అప్నా హక్ మాంగో'... 'మినిస్ట్రీ ఆఫ్ ఓబీసీ' అనే హ్యాష్ ట్యాగ్ లను జోడించారు.

# కార్పోరేట్‌కు దీటుగా పాఠశాలల అభివృద్ధి:తలసాని




**హైదరాబాద్, నవంబర్ 18 (సమ సమాజం):** కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మన బస్తీ మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అమిర్ పేటలోని ప్రభుత్వ హై స్కూల్‌ను మంత్రి తలసాని దత్తత తీసుకున్నారు. ఈ మేరకు స్కూల్ ను పరిశీలించారు. అక్కడ విద్యార్థులకు అందుతున్న వసతులపై ఆయన ఆరా తీశారు. అగర్వాల్ సమాజ్ ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు మంత్రి తలసాని షూష్ పంపిణీ చేశారు. పేద విద్యార్థులకు చేయూతను అందిస్తున్న దాతలను ఆయన అభినందించారు. విద్యార్థులు చక్కగా చదువుకుని.. వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. వారి చదువులకు ఆటంకం కలుగకుండా అవరసరమైన అన్ని రకాల వసతులను ఏర్పాటు చేస్తానని విద్యార్థులకు మంత్రి తలసాని హామీ ఇచ్చారు.




# అరవింద్‌కు మహిళలంటే గౌరవం లేదు

రాజ్యాంగం అంటే లెక్కలేదు

తెలంగాణ ప్రజలు తరిమి కొట్టడం ఖాయం

ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జల కాంతం

**హైదరాబాద్, నవంబర్ 18 (సమ సమాజం):** నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్‌పై ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జల కాంతం నిప్పులు చెరిగారు. ఎమ్మెల్సీ కవితపై ఆరోపణలు చేసిన అరవింద్‌ను తెలంగాణ ప్రజలు తప్పకుండా తరిమికొడుతారని హెచ్చరించారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవితో కలిసి గజ్జల కాంతం మీడియాతో మాట్లాడారు. అరవింద్‌కు రాజ్యాంగం మీద అవగాహన లేదు. ప్రజలను నమ్మించి మోసం చేశారు. మహిళలంటే గౌరవం లేదు. వాస్తవానికి రాజ్యాంగం మీద గౌరవం లేని వ్యక్తికి ఎంపీ అయ్యే అర్హత లేదు. కల్వకుంట్ల కవితను ఇష్టమొచ్చినట్లు విమర్శించడం సరైంది కాదు. నీకు అక్కాచె÷-లలెళు ఉన్నారో తెలియదు. నీ ఇంట్లో ఆడబిడ్డలు ఉంటే ఎలా గౌరవిస్తున్నావో అలా గౌరవించాలి. అరవింద్‌కు భయం మొదలైంది. నిజామాబాద్‌లో ఓడిపోతాననే భయంతో మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారు. ఆడబిడ్డలను విమర్శించడం బీజేపీ నేతలకు అలవాటు అయిపోయింది. దేశంలో కానీ, రాష్ట్రంలో కానీ ఆడవాళ్లను అగౌరవపరుస్తున్నారు. ఆడవారిని గౌరవించడం నేర్చుకోవాలి. అరవింద్ ప్రజాప్రతినిధి కావడం బాధాకరం. వచ్చే ఎన్నికల్లో ఎంపీగా గెలిచే ప్రసక్తే లేదు. ఆయనకు ఎంపీగా ఇదే చివరిసారి. వచ్చే ఎన్నికల్లో ఎంపీటీసీగా కూడా ఆయన గెలవలేడు. ఆడవారిని లెక్క చేయడం లేదు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపై కూడా విమర్శలు చేస్తున్నారు. కులాలను అవమాన పరుస్తున్నారు. భారత రాజ్యాంగాన్ని గౌరవించని నీలాంటి వ్యక్తిని తెలంగాణ, నిజామాబాద్ ప్రజలు తరిమేస్తారు. నీ మీ దాడి చేసే పరిస్థితి వస్తది. దానికే నువ్వు బాధ్యుడివి అని చెప్పారు. చాలా జాగ్రత్తగా మాట్లాడాలి. రాజ్యాంగం గురించి, చట్టం గురించి తెలుసుకో. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే బాగుండదు. ఖబడ్దార్ అని గజ్జల కాంతం




# చలన చిత్రం

# మానవ సంబంధాలను తెలిపే మీట్‌క్యూట్



## పెళ్లి గాసిప్స్‌పై తమన్నా సరదా వీడియో

ఇటు సౌత్, అటు బాలీవుడ్‌లో ఇటీవల వరుస ప్రేమ వివాహాలు జరుగుతున్న క్రమంలో తమన్నా కూడా త్వరలోనే పెళ్లి పీటలెక్కబోతోందనే వార్త ప్రచారంలోకి వచ్చింది. ముంబైకి చెందిన ఓ బిజినెస్ మ్యాన్‌ను తమన్నా పెళ్లి చేసుకోబోతోందని, సినిమాలు తగ్గించడానికి కారణం ఇదేనని గత వారం రోజులుగా చాలా వార్తలొచ్చాయి. ఈ పెళ్లి కబుర్లు తమన్నాకు కూడా చేరడంతో.. సోషల్ మీడియా ద్వారా క్లారిటీ ఇచ్చిందామె. . 'వ్యాపారవేత్త అయిన నా భర్తను పరిచయం చేస్తున్నాను.. అంటూ ఓ వీడియోను పోస్ట్ చేసింది. అందులో ఉన్న ఆ బిజినెస్ మ్యాన్ మరెవరో కాదు.. 'ఎఫ్ 3' సినిమాలో కాసేపు మేల్ గెటప్‌లో నటించిన తమన్నానే. ఆ వీడియోకి 'మ్యారేజ్ రూమర్స్... ప్రతి ఒక్కరూ నా జీవితానికి సంబంధించిన స్క్రిప్ట్ రాస్తున్నారు' అనే క్యాప్షన్స్ జోడించింది. మొత్తానికి తన పెళ్లి వార్తలను ఖండించడమే కాక, తనపై గాసిప్స్ క్రియేట్ చేసిన వారికి ఇలా స్ట్రాం÷-రగ్ కౌంటర్ ఇచ్చింది తమన్నా. ఈ ఏడాది ఇప్పటికే మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఆమె.. ప్రస్తుతం చిరంజీవికి జంటగా 'భోళా శంకర్'లో నటిస్తోంది. సత్యదేవ్‌తో కలిసి నటించిన 'గుర్తుందా శీతాకాలం' రిలీజ్ కావలసి ఉంది. హిందీ, మలయాళ భాషల్లోనూ ఆమె నటిస్తోంది.



టాలీవుడ్ స్టార్ హీరో నాని సోదరి దీప్తి ఘంట డైరెక్ట్ చేస్తున్న అంథాలజీ ప్రాజెక్ట్ మీట్ క్యూట్. రుహానీశర్మ, వర్ష బొల్లమ్మ, ఆదా శర్మ, ఆకాంక్ష సింగ్, శివ కందుకూరి, సునయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మేకర్స్ ముందుగా ప్రకటించినట్టుగానే ట్రైలర్‌ను లాంఛ్ చేశారు. నీకు మీట్‌క్యూట్ అంటే తెలుసా..? అనుకోకుండా ఇద్దరు అపరిచితులు కలిసినపుడు.. ఆ క్యూట్ సిచ్యుయేషన్స్..అంటూ అంథాలజీలో సాగే పాత్రలను పరిచయం చేస్తూ నాని వాయిస్ ఓవర్‌తో మొదలైంది ట్రైలర్. వివిధ రకాల ఏజ్ గ్రూప్స్ లో ఉన్న వ్యక్తుల పరిచయం మొదలు కొని, వారి ప్రయాణం ఎలా సాగిందనే కథాంశంతో మీట్ క్యూట్ సాగనున్నట్టు ట్రైలర్‌తో చెప్పింది దర్శకురాలు దీప్తి ఘంట. మీట్ క్యూట్ చిత్రంలో సత్యరాజ్, రోహిణి, దీక్షిత్ శెట్టి కీలక పాత్రలు పోషిస్తున్నారు. మీట్ క్యూట్ సినిమాకు విజయ్ బల్గానిన్ సంగీతం అందిస్తుండగా.. వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్ నేనితో కలిసి తెరకెక్కిస్తున్నాడు నాని. నవంబర్ 25 నుంచి సోనీ లివ్ లో స్ట్రీమింగ్ కానుంది మీట్ క్యూట్.

## మరో హర్రర్ సినిమా మసూద




సంగీత, తిరువీర్, కావ్య కళ్యాణ్ రామ్ ప్రధాన పాత్రల్లో సాయి కిరణ్ తెరకెక్కించిన చిత్రం 'మసూద'. రాహుల్ యాదవ్ నిర్మించిన ఈ హారర్ డ్రామా శుక్రవారం విడుదలయ్యింది. ఒక ట్రూ హారర్ డ్రామాగా రూపొందిన 'మసూద' చూసి థ్రిల్ ఫీల్ అయ్యాం అని మేకర్స్ అన్నారు. హై టెక్నికల్ వాల్యూస్‌తో రూపొందించిన ఈ చిత్రాన్ని థియేటర్‌లో చూస్తేనే మంచి ఎక్స్‌పీరియెన్స్ కలుగుతుందన్నారు. తమ చిన్నతనంలో చూసిన అమ్మోరు, దేవి చిత్రాలు ఏవిధంగా అయితే ప్రేక్షకుల్ని అలరించాయో, అంతే జెన్యూన్ గా 'మసూద' మెప్పిస్తుందన్నారు. నీలమ్ (సంగీత) ఒక ప్రైవేట్ స్కూల్లో సైన్స్ టీచర్. భర్త నుంచి విడిపోయిన తన ఏకైక కూతురు నాజియా (బాంధవి శ్రీధర్)ను చదివించుకుంటూ ఒక అపార్ట్‌మెంట్లో ఉంటుంది. అదే అపార్ట్‌మెంట్లో ఉండే గోపి (తిరువీర్) వీరికి చేదోడు వాదోడుగా ఉంటాడు. అయితే నాజియా ఉన్నట్లుండి ఒక రోజు విచిత్రంగా ప్రవర్తించడం మొదలుపెడుతుంది. ముందు డాక్టర్ కు చూపించినా ఫలితం ఉండదు. దీంతో ఆమెను పీర్ బాబా దగ్గరికి తీసుకెళ్తారు. అప్పుడే ఆమెను మసూద అనే ఆత్మ పట్టి పీడిస్తోందని అర్థమవుతుంది. ఇంతకీ ఆ మసూద ఎవరు.. నాజియాను ఆమె ఎందుకు ఆవహించింది.. ఈ ఆత్మ నుంచి నాజియాను బయటపడేయడానికి పీర్ బాబతో కలిసి నీలమ్.. గోపీ ఏం చేశారు అన్నది మిగతా కథ. కొంత కాలం హార్రర్ కామెడీలు బాగానే నడిచినా.. అవన్నీ ఒక మూస పద్ధతిలో సాగి ఆ జానర్ అటకెక్కేసింది. ఐతే ఇప్పుడు కొత్త దర్శకుడు సాయికిరణ్.. పూర్తిగా హార్రర్ జానర్ కు కట్టుబడి తీసిన సినిమా.. మసూద. రెగ్యులర్ హార్రర్ సినిమాలకు భిన్నంగా ఒక బ్యాక్ డ్రాప్ తీసుకుని.. అతను ప్రేక్షకులకు థ్రిల్స్.. చిల్స్ ఇవ్వడానికి ప్రయత్నించాడు. ఆ నేపథ్యమే సినిమాకు ఒక యునీక్ ఫీల్ తీసుకొచ్చింది. సినిమాలో కొన్ని మూమెంట్స్ చూసి ఒళ్లు జిల్లుమనడం ఖాయం. హార్రర్ సినిమాల్లో చాలా వరకు ఒక అమ్మాయికి దయ్యం పట్టడం.. ముందు వాళ్లు ఏవేవో ప్రయత్నాలు చేసి.. చివరికి ఒక స్వామిజీ లేదా పీర్ బాబా దగ్గరికి వెళ్లడం.. ఆ వ్యక్తి దయ్యం వదలగొట్టే పక్రియ చేపట్టడం.. ఈ క్రమంలో దయ్యం తాలూకు గతం వెల్లడి కావడం.. చివరగా ఏదో ఒకటి చేసి దయ్యాన్ని సాగనంపడం.. ఇదే టెంప్లేట్ ఉంటుంది. 'మసూద' కూడా ఈ ఫార్మాట్లో సాగే సినిమానే. కాకపోతే ఈ కథను నరేట్ చేసే విధానంలో కొంచెం వైవిధ్యం కనిపిస్తుంది. అంతే కాక దయ్యం ఫ్లాష్ బ్యాక్ కూడా విభిన్నంగా అనిపిస్తుంది. దయ్యాన్ని వదలగొట్టే బాబాల గురించి అందరూ చూపిస్తారు కానీ.. ఒక ముస్లిం అమ్మాయిని దయ్యంగా చూపించి.. తన నేపథ్యాన్ని సరికొత్తగా నరేట్ చేసిన తీరులో దర్శకుడు తన ప్రత్యేకతను చాటుకున్నాడు. ప్రేక్షకులు సినిమాలో కొత్తగా ఫీలయ్యేది దయ్యం ఫ్లాష్ బ్యాక్ విషయంలోనే. ఐతే దయ్యం పాత్ర నేపథ్యం అదీ కొత్తగా అనిపించినా.. ప్రేక్షకులను ఆశ్చర్యపరిచే ట్విస్టులైతే ఏమీ కనిపించవు. పతాక సన్నివేశాలు బాగానే అనిపించినా.. ఏదైనా సర్ప్రైజ్ ఉంటుందని ఆశించే ప్రేక్షకులకు నిరాశ తప్పదు. చివరి గంటలో వయొలెన్స్ డోస్ బాగా ఎక్కువే. రక్తంతో తెర తడిసి ముద్దయిపోయింది. 'మసూద' టీం పడ్డ కష్టం అయితే తెర మీద కనిపిస్తుంది. ఉన్నంతలో మంచి ప్రయత్నమే చేశారు. కానీ హార్రర్ సినిమాలైనా.. థ్రిల్లర్లయినా.. సాగతీతగా అనిపించకూడదు. కథనం పరుగులు పెట్టాలి.




## ఆర్‌సి–15 పాటకోసం 15కోట్లు ఖర్చు

డైరెక్టర్ శంకర్ సినిమాలకు ఉండే ఆ క్రేజ్ వేరు. భారతీయుడు, రోబో, ఐ లాంటి సినిమాలతో హిట్ కొట్టి, డిఫరెంట్ స్టైల్ ని పరిచయం చేశాడు. శంకర్ తీసిన సినిమాలన్నీ ఒక ఎత్తైతే, ఆయన సినిమాల్లో డైరెక్ట్ చేసిన పాటలు మరో ఎత్తు. ప్రపంచంలో ఉండే అద్భుతమైన ప్రాతాల్ని ఆయన పాటల్లో కళ్లకు కట్టినట్టు చూపిస్తాడు. ఒక్క పాటకోసం ఎన్ని రోజులైనా వేచి చూస్తాడు. ఎంత దూరం అయినా వెళ్తాడు. అయితే, రామ్ చరణ్ హీరో, కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తున్న చిత్రం 'ఆర్ సి15'లో ఒక పాటను భారీ బడ్జెట్ తో తీస్తున్నారు. దిల్ రాజు ప్రొడక్షన్ లో శ్రీ వెంకటేశ్వరా క్రియేషన్స్ పై తీస్తున్న ఈ చిత్రంలోని పాటను రూపాయలు 15 కోట్లు పెట్టి తీస్తున్నారు. 12 రోజుల పాటు న్యూజిలాండ్ లో షూటింగ్ జరుగుతుంది. ఈ పాటకు జానీ మాస్టర్ కొరియోగ్రఫీ, తమన్ మ్యూజిక్ కంపోజ్ చేస్తున్నారు. ఒక్క పాటను 15 కోట్ల బడ్జెత్ తీస్తున్నారన్న వార్త అందరినీ ఆశ్చర్యానికి గురిచేయడంతో పాటు సినిమాపై హైప్‌ను మరింత పెంచింది. ఈ సినిమాలో ఎస్.జే. సూర్య, అంజలీ, జయరామ్, సునిల్, శ్రీకాంత్, నవీన్ చంద్ర, నాసర్, రఘుబాబు, సముద్రకని ప్రముఖ పాత్రల్లో నటిస్తున్నారు.

## పుష్ప-2 కోసం అభిమానుల ఎదురుచూపు

ఏడాదవుతున్నా పట్టాలకెక్కని షూటింగ్

మరోమారు కేరళలో చిత్రం విడుదలకు సన్నాహాలు



అల్లు అర్జున్‌కి ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. తెలుగుతో పాటు కేరళలోనూ ఆయనకు అభిమానులున్నారు. 'పుష్ప' చిత్రంతో ఇండియా వైడ్‌గా ఇమేజ్ పెంచుకున్నాడు. అన్నీ అనుకున్నట్టు జరిగితే వచ్చే నెలలో 'పుష్ప 2'తో ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. కానీ ఇప్పటివరకు ఈ సినిమా సెట్స్‌కి వెళ్లలేదు. దీంతో దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నారు ఫ్యాన్స్. 'పుష్ప: ద రూల్' అప్‌డేట్ ఇవ్వాలంటూ నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే కేరళ అభిమానులు ఓ క్రేజీ డెసిషన్ తీసుకున్నారు. డిసెంబర్ 17కి 'పుష్ప' విడుదలై ఏడాది పూర్తవుతున్న సందర్భంగా 'తగ్గేదే లే' అంటూ ఈ చిత్రాన్ని కేరళలో రీ రిలీజ్ చేయాలని ఫిక్స్ అయ్యారు. దీనికోసం ఏర్పాట్లు కూడా చేసేశారు. ఓ సంస్థ కేరళ వ్యాప్తంగా వీలైనన్ని ఎక్కువ థియేటర్లలో 'పుష్ప'ను రీ రిలీజ్ చేయబోతోంది. ఈ మధ్య స్టార్స్ బర్త్‌డేలకి వారు నటించిన ఓల్డ్ సూపర్ హిట్ చిత్రాలను రీ రిలీజ్ చేస్తున్నారు. కానీ బన్నీ ఫ్యాన్స్ మాత్రం రీసెంట్ బ్లాక్ బస్టర్‌నే మళ్లీ విడుదల చేయాలనుకోవడం వెరీ స్పెషల్ అనే చెప్పాలి. ఈ సినిమా మలయాళంలో రికార్డు స్థాయి కలెక్షన్స్ వసూలు చేసింది. అక్కడి స్టార్ హీరోల సినిమాలకు పోటీగా బన్నీ సినిమా ఆడిందంటే తనకి ఏ స్థాయిలో క్రేజ్ ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇదిలా ఉంటే 'పుష్ప2' షూటింగ్ అతి త్వరలోనే ప్రారంభం కానుంది. సుకుమార్ అండ్ టీమ్ ప్రీ ప్రొడక్షన్‌ను పూర్తిచేసి సెట్స్‌కి వెళ్లడానికి సిద్ధమయ్యారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8897334003 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in